# గణేశ్ శ్లోకం

1. శుక్లాంబర ధరం విష్ణుం,
   శశి వర్ణం చతుర్ భుజం|
   ప్రసన్న వదనం ధ్యాయేత్,
   సర్వ విఘ్నోపశాంతయే||

***అర్థం:*** *ఓ దేవా, తెల్లని (**శుక్ల**) వర్ణ (**అంబర**-ఆకాశం) వస్త్రాలు ధరించి (**ధరం**), అన్నింటా వ్యాపించి (**విష్ణుం**), చంద్రుని (**శశి**) వలె తెల్లని రంగు (**వర్ణం**) ఛాయ కలిగి, నాలుగు (**చతుర్**) చేతులు (**భుజం**) కలిగి, ప్రశాంతమైన (**ప్రసన్న**), సంతోషకరమైన ముఖం (**వదనం**) కలిగిన నిన్ను మేము ఆరాధిస్తున్నాం (**ధ్యాయేత్**), దయచేసి మాకు ఎదురయ్యే అన్ని (**సర్వ**) అడ్డంకులను (**విఘ్నోప**) తొలగించండి (**శాంతయే**).*

2. అగజానన పద్మార్కం,
   గజాననమహర్నిశం|
   అనేకదం తం భక్తానాం,
   ఏకదంతముపాస్మహే||_______ 2

***అర్థం:*** *ఏనుగు (**గజ**) ముఖం (**అనన**) తో ఉన్న ఓ ప్రభూ, ఎవరి ముఖం చూసినపుడు తల్లి పార్వతిదేవి (**అగజ** - పర్వతం నుండి జన్మించినది/పర్వత రాజు కుమార్తె) ముఖం (**అనన**), సూర్యుని (**అర్కం**) కాంతి వలన విచ్చుకున్న అందమైన కమలం (**పద్మ**) వలె ప్రకాశిస్తుందో అటువంటి నిన్ను మేము ఎల్లప్పుడూ (**అహర్నిశం**) ధ్యానిస్తాము, ఆరాధిస్తాము (**ఉపాస్మహే**), నీవు (**తం**) నీ భక్తులకు (**భక్తానామం**) పుష్కలంగ (**అనేక**) వరాలను (**దం**) ఇచ్చేవాడివి, ఓ **ఏకదంత** మమ్మల్ని ఆశీర్వదించండి.*

# సుప్రభాత శ్లోకం

3. కరాగ్రే వసతే లక్ష్మీ,
   కర-మధ్యే సరస్వతీ|
   కర-మూలే స్థితా గౌరీ,
   ప్రభాతే కర-దర్శనం||

***<u>అర్థం:</u>*** *మనం సంపద కోసం పూజించే* ***లక్ష్మీ దేవి*** *మన అరచేతి కొనపై (**కరాగ్రే**) నివసిస్తుంది (**వసతే**), జ్ఞానం కోసం పూజించే* ***సరస్వతీ దేవి*** *చేయి మధ్యలో (**కర-మధ్యే**) ఉంటుంది, మరియు ధైర్యం కోసం మనం పూజించే* ***గౌరీ దేవి*** *చేతి మూలలో (**కర-మూలే**) ఉంటుంది (**స్థితా**), అందువలన ప్రతిరోజూ ఉదయాన్నే (**ప్రభాతే**) మనం మన అరచేతులను (**కర**) చూసుకొని (**దర్శనం**) ధ్యానించాలి.*

# <u>దీప ప్రజ్వలన శ్లోకం</u>

4. శుభం కరోతి కళ్యాణం
   ఆరోగ్యం ధన-సంపద|
   శత్రు-బుద్ధి-వినాశాయ,
   దీప-జ్యోతిర్-నమోస్తుతే ॥ _______ 3

***<u>అర్థం:</u>*** *మనకు మంచిని (శుభం), సంక్షేమాన్ని (కళ్యాణం), ఆరోగ్యాన్ని (ఆరోగ్యం), ధనాన్ని (ధనం) మరియు సంపదను (సంపద) ఇచ్చి (కరోతి), మన శత్రువుల (శత్రు) చెడు మనస్తత్వాన్ని (బుద్ధి) నాశనం (వినాశాయ) చేసే దీపానికి (దీప-జ్యోతిర్) నా నమస్కారాలు (నమోస్తుతే).*

# <u>శివుని శ్లోకం</u>

5. అహం నిర్వికల్పం నిరాకార రూపం|
   విభుర్వ్యాప్తి సర్వత్ర సర్వేంద్రియానామ్॥
   సదామే సమత్వం న ముక్తే న బంధః|
   చిదానంద రూపః శివోహమ్ శివోహమ్ ॥ _______ 2

***<u>అర్థం:</u>*** *నేను (**అహం**) సర్వవ్యాప్తిని (**నిర్వికల్పం**) మరియు ఎటువంటి రూపం లేని వాడిని (**నిరాకార రూపం**), నేను భస్మం (**విభుర్**) రూపంలో ప్రతిచోటా (**సర్వత్ర**) మరియు అన్ని (**సర్వ**) శరీర ఇంద్రియాలలోను (**ఇంద్రియాణాం**) వ్యాపించి (**వ్యాప్తి**) ఉన్నాను. నాకు ప్రపంచంలో, ముక్తి  లేదు (**న ముక్తే**), అనుబంధాలు లేవు (**న బంధః**) ఎల్లప్పుడూ (**సదామే**) అన్ని/అందరు సమానమే (**సమత్వం**). మనసులో ఎప్పుడు ఆనందంగా ఉండే నేను (**చిదానంద రూపహ**) శివుడిని (**శివోహమ్**).*

# శ్రీ రామ శ్లోకం

6. శ్రీ రామ రామ రామేతి
   రమే రామే మనోరమే|
   సహస్ర నామ తత్తుల్యం
   రామ నామ వరాననే ॥

***<u>అర్థం:</u>*** *"రామ రామ రామ" (రామ నామం) గురించి ధ్యానించడం ద్వారా, నా మనస్సు రాముడి యొక్క దివ్య చైతన్యంలో లీనమవుతుంది, ఇది అతీంద్రియమైనది. భగవంతుని వేయి నామాల (విష్ణు సహస్రనామ-స్తోత్రం) అంత గొప్పది రామ నామం.*

# శ్రీ కృష్ణ శ్లోకం

7. కస్తూరీ తిలకం, లలాట ఫలకే, వక్ష:స్థలే కౌస్తుభం
   నాసాగ్రే నవ మౌక్తికం, కరతలే వేణుం కరే కంకణం|
   సర్వాంగే, హరి చందనం చ కలయం, కంఠేచ ముక్తావళిమ్
   గోపస్త్రీ పరివేష్టితో, (విజయతే గోపాల చూడామణిం)--2॥

***<u>అర్థం:</u>*** *విశాలమైన (**ఫలకే**) నుదుటి (**లలాట**) మీద మంచి సువాసన (**కస్తూరి**) గల తిలకం (**తిలకం**), ఛాతీ (**వక్ష:స్థలే**) మీద సముద్ర మంథనం సమయంలో పొందిన కౌస్తుభ మణి (**కౌస్తుభం**), ముక్కు కొనపై (**నాసాగ్రే**) ముత్యం (**నవ మౌక్తికం**) తో చేసిన నత్తు, చేతులు (**కరే**) కంకణాలతో (**కంకణం**) అందంగా అలంకరించబడి, మృదువైన అరచేతిలో (**కరతలే**) పిల్లనగ్రోవి (**వేణుం**) మరియు శరీరమంతా (**సర్వాంగే**) గంధం (**హరిచందనం చ**) అభిషేకం చేసినట్లుగా పూసుకొని (**కలయం**), మెడ (**కంఠేచ**) లో ముత్యాల హారంతో (**ముక్తావళిం**) అలంకరించబడిన శ్రీ కృష్ణుడు (**గోపాల**), వేడుకతో (**విజయతే**) గోపిక స్త్రీల (**గోపస్త్రీ**) సమూహంలో (**పరివేష్టితో**) తలపై అలంకరించబడిన రత్నం (**చూడామణిం**) లా ప్రకాశిస్తున్నాడు.*